

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6 జనవరి 2026 17 పేజీలు


# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి





- తేడాలు వస్తే సహించేది లేదు..
- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..
- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- టీజీఎండిసి సిబ్బందికి సూచన..
- వీణవంక మండలం చల్లూరులో ఇసుక క్వారీ తనిఖీ
- పచ్చనూరు మామిడాలపల్లిలో ఇసుక చెక్ పోస్టుల పరిశీలన..

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

### అరుణాచలం, సింహాచలం తరహాలో

## గిరిప్రదక్షణ ఏర్పాట్లకు ప్రణాళిక రూపకల్పన

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- కొండగట్టు గిరిప్రదక్షణ రోడ్డును పరిశీలించారు..

సూర్య మల్యాల:

జగిత్యాల ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతంలో భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం కొండగట్టు లోని రోడ్డు మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ కొండగట్టు ఆలయం చుట్టూ భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి కావాల్సిన ఏర్పాట్ల గురించి రెవిన్యూ, ఫారెస్ట్, ఆర్ �therefore బి, పంచాయతీ రాజ్, సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గిరిప్రదక్షణ కొరకు ముఖ్యంగా రోడ్డు విస్తారంగా ఉండాలని మార్గ మధ్యలో (మిగతా 2లో)



### ప్రణాళిక ప్రకారం

## సాగునీటిని విడుదల చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష 2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే సమస్యలను పరిష్కరించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాలో దరఖాస్తుదారుల నుండి వచ్చిన అర్జీలను అదనపు కలెక్టర్ వేణు తో కలిసి స్వీకరించారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల కొమురయ్య ఇందిరమ్మ (మిగతా 2లో)

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - మొత్తం 129 దరఖాస్తుల రాక

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధి కారులకు పంపారు.రెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధి కారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల



శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధి కారి, మైనార్టీ సంక్షమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.

**- వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి**

జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవ నాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసర మైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు.

**- ఇంచార్జి కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికే సైకిళ్ల పంపిణీ

**సూర్య.ఇల్లంతకుంట**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకే కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ, ఫీజుల చెల్లింపులు చేస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోదీ కానుక సైకిల్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. పెద్ద లింగాపూర్,సిరికొండ రామోజీపేట గ్రామాలకు సంబంధించిన 31 మంది 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజ య్ కుమార్ మంచి కార్యక్రమాన్ని చేపట్టారని,



ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందజేస్తున్నందుకు తల్లిదండ్రులు చాల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు,ఈ కార్యక్రమంలో తను పాలుపంచుకోవడమే అదృష్టం అని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు పదవతరగతిలో మంచి మార్కులు సాధించేలా ఇష్టపడి చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చెప్పాల శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ గన్నేరం వసంత నర్స య్య,ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, ప్రధానోపా ధ్యాయులు బోయిని తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠ శాల చైర్మన్ కొట్టే రజిత,బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,పిట్టల రేణుక రెండ్ల మధుసూద న్, మండల నాయకులు అమ్ముల అశోక్,కోల సంతోష్, వార్డ్ సభ్యులు.కర్రి నవీన్ కుమార్ మా మిండ్ల రాజు, బండారి రాణి, దర్శనం మరియా, లింగంపల్లి అనిల్, గుడిసెల రజినీకాంత్,కాసు పాక శ్రీనివాస్ బూతు నాయకులు పయ్యావుల బాలయ్య, మధుసూదన్, కీర్తి రాజు, పలుమారి రవి తుమ్మలపల్లి కనకారావు సీనియర్ నాయ కులు కరేద రమణారెడ్డి, దుద్దెడ రాజు ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామసు లు పాల్గొన్నారు.

# యువత స్టడీ మెటీరియల్స్‌కు అండగా ఉంటా...

**- విన్నర్ సంస్థ చైర్మన్ ప్రసన్న హరికృష్ణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు స్టడీ మెటీరియల్స్ అందించేం దుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, విన్నర్ సంస్థ చైర్మన్ ప్రసన్న హరికృష్ణ తెలిపారు. ప్రసన్న హరికృష్ణ జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా గ్రంథలయానికి పోటీ పరీక్షలకు ఉపయో గపడే స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రస న్న హరికృష్ణ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతతో కాసేపు మాట్లాడా రు. సమయం చాలా విలువైందని ఉన్న సమయంలో ఎక్కువ శ్రద్ధ పెట్టి పోటి పరీక్షల్లో నెగ్గి ఉద్యోగం సంపాదించాలన్నారు.ఉద్యోగం సాధించకపోతే ఐదు సంవత్సరాలు వెనుకబడి పోతామని గుర్తు చేశారు.అసెంబ్లీ సమావే శాల అనంతరం గ్రూప్స్ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని,సబ్జెక్టులలో కొంత మార్పు జరుగుతుందని తెలిపారు.దానికి అనుగుణంగా తాను కొత్త మార్పులతో మెటీరియల్స్ ను సిరిసిల్ల కు ఉచితంగా అందిస్తానని అవసర మైతే తానే ఇక్కడ ఉండి ఉచిత శిక్షణ ఇస్తానని స్పష్టం చేశారు.ఈ ప్రాంతశీ వాడిగా ఇక్కడ యువతకు అండదంటగా నిలిచి వారి విజయాల్లో పాలుపం చుకుంటానని ప్రసన్న హరికృష్ణ తెలిపారు.

# మాస్టర్ మైండ్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే చేతుల మీదుగా మాస్టర్ మైండ్స్ నూతన సంవత్స ర క్యాలెండర్‌ను సోమ వారం ఆవిష్కరించారు. పాఠశాల ప్రతినిధులు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విద్యార్థుల సమగ్రాభి వృద్ధి కోసం చేపడు తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్యామ్, ఎల్లారెడ్డిపేట ప్రిన్సిపాల్ లవీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజా రాం, అరుణ్, ఉన్నారు.

# నూతన పాలకవర్గానికి బోధి యూత్ ఘన సన్మానం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాన్ని బోధి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం భవనంలో సోమవారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుళ్లేందుకు కృషి చేస్తానని, ఈ అభి వృద్ధిలో బోధి యూత్ సభ్యులు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామా భివృద్ధి, ప్రజా సంక్షమమే లక్ష్యం గా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి శ్రీకాం త్, వార్డు సభ్యులు నక్క పర్శరాములు,దువ్వల అజయ్,తిరుపతి,ఎదురుగట్ల నగేష్, లక్ష్మ, బోధి యూత్ అధ్యక్షుడు దుంద్రపెల్లి అరుణ్, కార్యవర్గ సభ్యులు ప్రణయ్, మహేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి ఉపసర్పంచ్‌కు ఫోటో బహుకరణ

**సూర్య బోయినపల్లి**



ఇటీవల ఎన్నికలలో బోయినపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన మెరుపుల చందనబి జలంధర్‌లను సోమవారం గ్రామ యువకులు మర్యాదపూర్వక కలిసి శాలువతో సన్మానించి వారికి ఫోటోను బహుకరించి అభినందనలు తెలియజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెగ్గర్ల మహేందర్, పెగ్గర్ల రాజశేఖర్, సందరగిరి అశోక్, పొత్తూరి సురేష్ బాబు, పంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# విపిఎల్-5 ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**సూర్య వీర్నపల్లి**



వీనపల్లి మండల కేంద్రంలో వీపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రజా ప్రతినిధు ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్, ఎస్సై లక్షణ్ ప్రారంభిం చారు. టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించెందుకు నిర్వహిస్తు న్నాం అని అన్నారు. టోర్నమెంట్‌కు నగదు బహుమతులు ఇస్తున్నట్లు సర్పంచ్ జ్యోత్స్న-అరుణ్ కుమార్ క్రీడాకారులకు తెలియజేశారు. క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పం చ్లు రాజేష్ గౌడ్, సాయిలు, రమేష్, గంగునాయక్, పరుశురాములు, జనా ర్ధన్, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అభ్యర్థుల ఎన్నిక

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఎన్నిక అధికార పక్షం,ప్రతిపక్షం పోటాపోటీగా ప్రకటించుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్య క్షనిగా యాస సందీప్‌ను 14 మంది ఉపసర్పంచుల మద్దతుతో ఎన్నికైన ట్టు ప్రకటించగా, బిఆర్ఎస్ పార్టీ మండల ఉప సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్ష నిగా ఆసాని శ్రీకాంత్ రెడ్డిని 18 మంది ఉప సర్పంచ్‌ల మద్దతుతో ప్రకటించారు.



# వల్లంపట్ల హైస్కూల్‌లో వాలీబాల్ పోల్లా వితరణ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని వల్లంపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో వాలీబాల్ క్రీడలకు పోల్లాను అదే గ్రామానికి చెందిన కట్ట సుందర్ రెడ్డి రూ.8వేల విలువ గల వితరణగా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కొరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్, పిడి సాబిర్, ఉపాధ్యాయ బృందం సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య

**సూర్య తంగళ్లపల్లి**

పద్మనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మోర నిర్మల, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అంతయ్య కు కృతజ్ఞతలు తెలిపిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 6 జనవరి 2026 4


# ఎస్సారెస్పీ ప్రధాన కాలువకు గండి

## - ఆందోళనలో రైతాంగం - పట్టించుకోని అధికారులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం బట్టపల్లి, పోతారం, సారంగాపూర్ గ్రామాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువకు గండి పడటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి డి-53 ద్వారా 12ఎల్ (సారంగాపూర్‌కు వచ్చే కాలువ) వైపు వచ్చే కాల్వలో గండిపడటంతో, ఆయా గ్రామాలకు సాగునీరు అందే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు తెలిపారు. పంటల సాగు కీలక దశలో ఉన్న సమయంలో కాలువకు గండి పడటంతో నారుమడులు, పంట పొలాలు ఎండిపోతాయనే భయం నెలకొందని రైతులు ఆవేదన



వ్యక్తం చేశారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీలపై ఖర్చు చేసినట్లు పేర్కొంటూ, తక్షణమే నీరు విడుదల చేయకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గండిని వెంటనే పూడ్చి, మరమ్మత్తులు చేపట్టి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్ఎస్పీ అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఈ అంశంపై చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు. చెరువును సందర్శించి, అధికారులను కలిసి రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# అల్ఫోర్స్ పాఠశాలల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్, శివవీధి అల్ఫోర్స్ పాఠశాలల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక మల్యాల క్రాస్ రోడ్‌లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో, కృష్ణానగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో, విద్యానగర్‌లో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్‌లో శివ వీధి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలలో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహించినటువంటి సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. సంక్రాంతి సంబరాలు దేశవ్యాప్తంగా వివిధ పల్లెలలో, పట్టణాలలో కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చాలా గొప్పగా వేడుకగా నిర్వహించుకోవడం ఒక గొప్ప ఆనవాయితి అని నేటికి తరగని ఉత్సాహంతో ఈ సంప్రదాయం



అనేది కొనసాగిస్తుండడం చాలా ప్రశంసనీయమని అన్నారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం అని పల్లెల ప్రాముఖ్యతను తెలుపుతామని వారు చెప్పారు. ముఖ్యంగా రైతులకు చాలా గొప్ప పండుగని అదేవిధంగా మహిళల సైతం ఈ పండుగను చాలా విశిష్టంగా పరిగణిస్తారని వారు చెప్పారు, ఈ పండుగలో ప్రధానమైన ముగ్గులు చాలా సృజనాత్మకంగా ఆకర్షణీయంగా వేస్తారని పిండివంటలు చాలా రుచికరంగా చేయడమే కాకుండా పేదవారికి పంచి పెట్టడం చాలా గొప్ప అనుభూతినిస్తుందని వారు చెప్పారు. మహిళలు గౌరీ దేవి వ్రతాన్ని ఆచరించి మాంగల్యాన్ని, అష్టైశ్వర్యాలను పొందుతారని చెప్పారు. అదేవిధంగా చెడు మీద మంచి సాగించిన విధంగా భావిసారని ఈ పండుగ మన రాష్ట్రంలో పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్లో ఆకాశమే హద్దుగా నిర్వహించుకుంటారని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలైన భోగి, నోములు, భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 55 ధరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 55 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత, బి.రాజ గౌడ్, మెట్‌పెల్లి ఆర్డీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలి

**- జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ**

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల గుంలాపూర్‌లను సందర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారము మాధ్యహ్న భోజనంను విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పరిసరాల శుభ్రత పాటించాలని, FLS కార్యక్రమం



3వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాబోయే SSC పరీక్షలకు విద్యార్థుల సంసిద్ధులను చేయాలని, SSC ప్రత్యేక తరగతులను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,ప్రధానోపాధ్యాయులు నిషత్ అంజూమ్, ఉదయరూప, వి.గంగాధర్, సి.ఆర్.పి పి.గంగాధర్‌లు పాల్గొన్నారు.

## బతికపల్లిలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య పెగడపల్లి**

మండలంలోని బతికపల్లి గ్రామంలో సోమవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ



సర్పంచ్ మహేశ్వరి మధుకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి మధుకర్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి నిత్యం ప్రజా సేవకు కృషికి పాటు పడతారని అన్నారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేసేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, మన్నే గంగరాజం, వార్డు సభ్యులు కట్ల రాజు, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, ఎలగొండ వెంకటరమణ,చింతకుంట్ల శ్రీనివాస్, బాలసాని అనిల్ గౌడ్, మల్యాల గంగ జమున కనకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూసాల తిరుపతి,ఇప్ప మహిపాల్ రెడ్డి, పెయ్యాల రాజు,బాలుసాని మల్లేశం గౌడ్, బత్తిని చంద్రశేఖర్ గౌడ్ తాటిపర్తి రాజేందర్ రెడ్డి, తాటిపర్తి ఉపేందర్ రెడ్డి, కురుమ చంద్రారెడ్డి నాగిరెడ్డి నగేష్ రెడ్డి,నల్ల రమేష్, అందే తిరుపతి బాలుసాని రవి గౌడ్, పోచంపల్లి రవి, ముంజ మహిపాల్ , మద్దేల సుధీర్,సుంకే అంజయ్య, జూపాక శ్రీనివాస్, కరీం రంగన్న, వడకాపురం గంగాధర్, రాజేశం, సుంకే దుర్గాప్రసాద్, శ్రీరామ్ భీమరాజ్, నిమ్మ చంద్రమౌళి మహేష్, జలీల్, సుంకే లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెల ఈవీఎం గోదాము తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దరూర్ క్యాంప్‌లో గల గోదాములోని ఈవీఎంలను



భద్రపరిచిన యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బి.ఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏ.వో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజాను అమ్మిన, వినియోగించిన కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షలకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు, డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.

## శ్రీ రాజ రాజేశ్వర నాగలయం హుండీ లెక్కింపు

**సూర్య,రాయికల్**

మండలంలోని కొత్తపేట గ్రామంలో కల శ్రీ రాజ రాజేశ్వర నాగలయం నందు హుండీ లెక్కింపు చేపట్టారు. రూపాయలు 2,29,993 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ



జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, ఆలయ ఈఓ ముద్దం విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ దానవేని రాము, సర్పంచులు మీనుగు రాజగంగు-అంజయ్య, బోదాసు చంద్రశేఖర్,సంగెం కీర్తన రమేష్, ఉప సర్పంచులు తునికి రంజిత్,బోదాసు రాజేష్,మందుల శ్రీనివాస్,ముద్దం సురేష్,సెక్రటరీ రాజేష్, జిపిఓ దశకుమార్ నాయకులు మాద రమేష్,బోగ మల్లయ్య, చొప్పరి వెంకటేష్,జంగిలి లవన్,నాగిరెడ్డి, సత్యనారాయణ రావు, సత్యనారాయణ,పల్లపు వెంకట్,మ్మురి లక్ష్మి,నార్లే రాములు,చొప్పరి నరేశ్, దేవాదాయ శాఖ సిబ్బంది శివ కేశవ్,గంగాధర్, రాజేందర్,మూటపల్లి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దోనూర్ రామాలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య ధర్మపురి**

మండలంలోని దోనూర్ గ్రామ రామాలయం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా



కొండపెల్లి ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులుగా తోట లక్ష్మణ్, శనిగారపు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఆసం హన్మండ్లు, ప్రచార కార్యదర్శిగా అమరకొండ పృథ్వీరాజ్, కోశాధికారిగా గాజుల గౌతమ్, సహాయ కార్యదర్శులుగా దాసండ్ల బాపు, లెక్కల మొగిలి, చొప్పదండి వెంకటేష్, గొల్లెన వినోద్, కార్యవర్గ సభ్యులుగా బట్టిపెల్లి మల్లేశం, కొత్తపెల్లి దుబయ్య, మేడి లచ్చ న్న, దాసరి సుధాకర్ (పెద్ద), జంగం రాయమల్లు, గౌరవ అధ్యక్షులుగా కొండపెల్లి సత్యనారాయణ, రావు, తోట సరేందర్, మోతే లక్ష్మకాంతంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా టీఎన్జీవోల క్యాలెండర్-2026

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా, పట్టణ శాఖల ఆధ్వర్యంలో ముద్రించిన టీఎన్జీవోల క్యాలెండర్‌2026ను గౌరవ జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు సహా ఉద్యోగ వర్గాలన్నిటికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణ రావు, టీజీఓల అధ్యక్షఉకార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, హరికృష్ణ, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగారి రమేష్, పోలు కిషన్, నాగరాజు పాల్గొన్నారు. అలాగే పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు మారుపాక రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, శారద, సవిత, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, సుస్మిత, గోవింద పతి శ్రీనివాస్, లవ కుమార్, కమలాకర్, కొండయ్య, అస్గర్, కడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గిరిధర్ రావు, ఏవి రాజేశ్వరరావు వంశీ భీమ్రావు, కర్ణాకర్, రాజ మల్లయ్య, నారాయణ, పాండు, పవన్, లైసెన్స్ సర్వేయర్లు జగన్ తదితరులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చెయాలి

## - బాల కార్మికుల నిర్మూలనకు సమిష్టిగా పరిచేయాలి
## - బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించండి
## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షించాలని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు అందరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్





కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమలు, హోటళ్ళు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమిష్టిగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బడీడు పిల్లలు అందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన ప్రత్యేకంగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఇంచార్జి జిల్లా సంక్షమ అధికారి సుగుణ, టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, లేబర్ కమిషనర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, క్వాలిటీ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సిడీపీవోలు, పోలీస్, లేబర్, బాలల రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎర్లీ ఇయర్స్ స్పోర్ట్స్ కార్నివల్

**సూర్య కరీంనగర్**

అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎర్లీ ఇయర్స్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఎర్లీ ఇయర్స్ స్పోర్ట్స్ కార్నివల్ ఆనందం, ఉత్సాహం, ఉల్లాసంతో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం పూర్తిగా తల్లిదండ్రుల సముదాయానికి అంకితమై, తల్లిదండ్రులుఉపిల్లలు కలిసి పాల్గొనే విధంగా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. పిల్లలు, తల్లిదండ్రులు కలిసి పాల్గొన్న వివిధ సరదా ఆటలు, శారీరక చురుకుదనాన్ని పెంపొందించే కార్యకలాపాలు, సమూహ ఆటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ





ఆటల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సమన్వయం, సహకారం, జట్టు భావన పెరిగాయి. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఆటల్లో పాల్గొనడం వల్ల పరస్పర అనుబంధం మరింత బలపడింది. ఈ వేడుకకు పాఠశాల చైర్మన్ కొమరయ్య సోగాని, మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సోగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరై తమ ప్రోత్సాహంతో కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చారు. ఈ స్పోర్ట్స్ కార్నివల్ ద్వారా ఆనందంతో కూడిన అభ్యాసం, క్రమశిక్షణ, సమిష్టి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది. పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని చాటిచెప్పిన ఈ కార్యక్రమం, అందరికీ మధుర జ్ఞాపకాలతో విజయవంతంగా ముగిసింది.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్**

నగునూరు గ్రామ అభివృద్ధి గురించి మంజూరి అయినటువంటి MGN-REGS నిధుల నుండి రూ.లు 50,00,000/- నిధులను నగునూరు గ్రామ ప్రజల సౌకర్యార్థం కొరకు వినియోగించకుండా 1వ (ప్రస్తుత 2వ) డివిజన్ మాజి బి.జె.పి. కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్ నివాసం తీగలగుట్టపల్లి, కరీంనగర్‌కు చెందిన ఇతను తన స్వంత ఫామ్ హౌజ్, వ్యవసాయ భూముల కొరకు నగునూరు గ్రామములో వేయవలసిన సి.సి. రోడ్డు, డ్రైనేజిని వేయవలసిన దానిని తన స్వంత ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఇట్టి దానిపై సరియైన సమగ్ర విచారణ జరిపి నిధులను దుర్వినియోగం చేసిన వారిపై, రోడ్డు వేసిన కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని కోరుతూ సోమవారం నగునూరు



గ్రామ వాస్తవ్యులు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల్ల రాజు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్, బండివెల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ప్రజావాణిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినారు.

# శాశ్వత పరిష్కారం కోసమే అంతర్గత రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**



విద్యానగర్ 21వ డివిజన్‌లో 20 లక్షలతో సిసి రోడ్లు, మురుగు కాల్వ నిర్మాణానికి మరియు రాంచంద్రాపూర్ కాలనీ 11వ డివిజన్‌లో 25 లక్షలతో సిసి రోడ్లు, మురుగుకాల్వ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మిగిలిపోయిన అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో బోనాల శ్రీనివాస్, వరాల నర్సింగం, చేవెళ్ల మల్లికార్జున్, ఊరడి లత, వెన్నం రజితా రెడ్డి మిర్యాల శ్రీధర్ రెడ్డి, గుడిపాటి రమణా రెడ్డి, తాళ్లపల్లి మహేష్ గౌడ్, భూపతి జగన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సుతారి శ్రీనివాస్, నాగరాజు, అనిత, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ లో చేరిక

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన పలువురు వార్డ్ సభ్యులు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య జమ్మికుంట**



త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధమవుతున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు నిర్వహించు సమయంలో వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్త ఏడాది వేళ...అధికారులందరూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సంవత్సరం పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు, సంఘాల నాయకులు కలెక్టర్, అదనపు కలెక్టర్లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో, టీజీవో సంఘాలకు సంబంధించి క్యాలెండర్లను ఆవిష్కరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 299 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై కేంద్రం ఆంక్షలు...

## - గ్రామీణ పేదలకు ఉపాధి కుదింపు

**సూర్య, శంకరపట్నం:**

ఉపాధి హామీ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మార్పుల ద్వారా పని దినాలు తగ్గుతున్నాయని వామపక్షలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 2006లో యూపీఏ - 2 ప్రభుత్వ హయాంలో చట్టబద్ధంగా అమలు లోకి వచ్చిన ఈ పథకం గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించిందని గుర్తు చేస్తున్నారు. ఉన్న ఊరిలోనే పని లభించడంతో వలసలు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని నేతలు చెబుతున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకానికి నిధులు, నిబంధనల ద్వారా కోతలు పెడుతోందని విమర్శలు చేస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) అమలుతో కూలీలకు ఇబ్బందులు పెరిగాయని ఆరోపిస్తున్నారు. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం ఫొటోలు అప్ లోడ్ చేయాల్సిన నిబంధన వల్ల కూలీలు పనులకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. దీంతో



గతంలో సాగు పనులతో కలిపి ఉపాధి పనులు చేసే అవకాశం కోల్పోయారని తెలిపారు. ఫలితంగా పని దినాల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు లెక్కలు సూచిస్తున్నాయని అంటున్నారు. 60:40 నిధుల నిష్పత్తితో రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరిగిందని విమర్శించారు. కేంద్రం కార్పొరేట్ వర్గాలకు రాయితీలు ఇస్తూ పేదలను విస్మరిస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్రం విఫలమైందని నేతలు వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పు వెనుక రద్దు ఉద్దేశమే ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోట్లాది కూలీల జీవనాధారమైన ఈ పథకాన్ని బలహీనపరచొద్దని వామపక్షలు డిమాండ్ చేస్తున్నాయి. పేదల కడుపు నింపే సంక్షమ పథకాలపై కోతలు విధించవద్దని కేంద్రాన్ని కోరుతున్నాయి.



# ఏడేళ్ల బాలికపై అత్యాచారం

**సూర్య మల్లాపూర్**

ఎక్కడో చోట మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. పోక్సో, నిర్భయ, కఠినమైన అత్యాచార చట్టాలు ఉన్నప్పటికీ కామాంధులు భయపడటం లేదు. ముఖ్యంగా చిన్న పిల్లలపై అత్యా చారాలకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం పెరుగుతూనే వున్నాయి. ఇలాంటి సంఘటనల్లో చాలా వరకు వారికి తెలిసిన వ్యక్తుల నుంచే ఆపద ముంచుకొస్తుంది. మండలంలోని ఓ గ్రామంలో ఏడేళ్ల బాలిక పై ఇరవై యేండ్ల యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాలిక ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఒకే వీదిలో వుంటున్న యువకుడు బాలికను ఇంట్లోకి తీస్కెళ్లి ఘాతుకానికి పాల్పడ్డాడు. బాలిక గుక్క పట్టి ఏడవటాన్ని గమనించిన స్థానికులు యువకుడి చెర నుంచి విడిపించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తరలించారు.

# విశేష ఆదరణ పొందుతున్న సూర్య

## - సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య మల్లాపూర్**

ప్రజలకు నిరంతరం నిజమైన, నిష్పక్షపాత వార్తలను అందిస్తూ నేటి దినపత్రిక సూర్యః విశేష ఆదరణ పొందుతుందని ఎస్ఐ. రాజు అన్నారు. సోమవారం సూర్య క్యాలెండర్ ను పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ సమాజాభివృద్ధి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్ (టియుడబ్ల్యుజె-ఐజెయు), ముత్యాల రమేష్ (టియుడబ్ల్యుజె హెచ్-143), ఉపాధ్యక్షులు సభావత్ మల్లేష్, దిశ రిపోర్టర్ సింగిరెడ్డి అశోక్ రెడ్డి, ప్రజాకలం రిపోర్టర్ బద్దం రాంచంధర్ రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని బైక్ ఢీ

**సూర్య గంగాధర**

రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి నీ బైక్ ఢి కొన్న సంఘటన చోటుచేసుకుంది. గంగాధర ఎస్సై వంశీకృష్ణ వివరాల ప్రకారం గంగాధర మండలం గోపాలరావుపల్లి చెందిన అమ్ముల విజేందర్ తండ్రి బాలయ్య వయస్సు 46 సంవత్సరాలు అను వ్యక్తి మధుర నగర్ లోని తన ఇంటి నుండి గంగాధర ఎక్స్ రోడ్ నడుచుకుంటూ వెళ్తుండగా బోయినపల్లి నుండి గంగాధర ఎక్స్ రోడ్ వైపు వెళ్తున్నటువంటి బైక్ ఏపీ 15బీజే 2518 అను నెంబర్ గల బైకులు అతివేగంతో, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి విజేందర్ ను ఢీకొనడంతో అతడు అక్కడే కిందపడగా అతని కాలికి, చేతులకి, ముక్కు నుండి రక్తం కారుతున్నా గాయాలు కాగా చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించగ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. బైకు నడిపిన వ్యక్తి వివరాలు తెలుసుకోగ అతని పేరు శివరాత్రి నవీన్ అతనికి కూడా తీవ్ర గాయాలు అయ్యి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తా...

## - ఐటీ మినహాయింపు, మెడికల్ బోర్డు ఏర్పాటు అంశాలను సీఎం దృష్టికి తీస్కెళ్లి పరిష్కారం మార్గం చూపిస్తా

## - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సూర్య-గోదావరిఖని:**

బొగ్గు గనుల్లో పని చేసే కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలం అని, సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పై పార్లమెంటులో ప్రస్తావించి వాటికి పరిష్కారం మార్గం చూపిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి జిడి-11వ భూగర్భ గనిలో ని 3వ సీమ్, 46వ లెవల్ లో కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి పనులను స్వయంగా ఆయన పరిశీలించారు. మ్యాన్ రైడింగ్ వెహికల్ ద్వారా మూడు కిలోమీటర్ల వరకు భూగర్భ బరిలోకి వెళ్లిన ఆయన కాలినడకన మరో మూడు కిలోమీటర్లు వెళ్లి కార్మికుల పని చేస్తున్న ప్రాంతాల వద్దకు వద్దకు వెళ్లారు. ముందుగా గని ఆవరణలో కార్మికులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కార్మికులకు ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పని స్థలాల్లో తీసుకుంటున్న భద్రత చర్యలు, సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే చర్యలు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత వంటి విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల సమస్య, మెడికల్ బోర్డు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్మికుల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సమస్యలపై రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ వంశీకృష్ణ కు రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, మైన్ ఏజంట్ చిలుక శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఎంపీ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్, ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ నాయిని శంకర్, నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, కామ విజయ్, తిప్పారపు మధు, మాదాసు విజయ్, సతీష్, చింతల శ్రీనివాస్, విజయ్, రవి, తదితరులు ఉన్నారు.




విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

పెద్దపల్లి

◆ రామగుండం ◆ పాలకుర్తి ◆ అంతర్గాం

కరీంనగర్

◆ కరీంనగర్ రూరల్ ◆ చొప్పదండి

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యాసంగి పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 8 వరకు 7 తడులలో యాసంగి పంటకు ఎస్ఆర్ఎస్పీ నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్లు, 8 రోజులపాటు పెద్దపెల్లి జిల్లాకు సాగునీరు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నీరు అందుబాటులో ఉందని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ఇతర జిల్లా అధికారులతో



సమన్వయం చేసుకుంటూ ఎక్కడ నీటి వృధా ఉండదానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. డీ-83, డీ-86 కాలువలలో ఎక్కడైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రతి వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, యూరియా స్టాక్ ఎక్కడ అందుబాటులో ఉంది అనే అంశం రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కే. శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి ఎంఈఓ వివరణ

**సూర్య, ముస్తాబాద్**

సూర్య నేటి దిన పత్రికలోపాఠశాలలోని భారీ చెట్లు నరికివేత అనే శీర్షికతో ప్రచురితమైన వార్త వివరణను ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డిని కోరగా యు పి ఎస్ తెర్లుమద్ది పాఠశాల ఆవరణలో విపరీతంగా విస్తరించి ఉన్న చెట్ల కారణంగా కోతులు బెడద,అవి విద్యార్థులపై దాడి చేయడం,వాటి మలవిసర్జతో దుర్గంధ వాసన,పాఠశాల ఆవరణం అపరిశుభ్రంగా మారిందని అన్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ అడగగా చెట్ల కొమ్మలు( విలువ లేని,పనికిరాని)తీసివేయాలని, దీనికిగాను ఖర్చు 5000 వ్యయం అవుతుందన్నారు. పాఠశాలలో నిధులు లేని కారణంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులతో గ్రామపంచా


సూర్య
పాఠశాలలోని భారీ చెట్లు నరికివేత

యతీ నూతన పాలవర్గం ఏర్పడిన తర్వాత వారి సహాయంతో సమస్య పరిష్కరించుకోవచ్చని చేసిన తీర్మానంతో చెట్ల నరకడం జరిగిందని తెలిపారు. కానీ పాఠశాలకు సెలవుల కావడంతో ఉపాధ్యాయులు లేకపోవడం అదునుగ చూసుకొని గ్రామపంచాయతీ తీర్మానాలకు విరుద్ధంగా స్థానికంగా కొంతమంది నాయకులు గ్రామపంచాయతీ సిబ్బందితో వేర్లతో సహా భారీ వృక్షలను,వేప కలపను నరికి, కలపను అమ్ముకొని,పనికిరాని కొమ్మలను పాఠశాల ఆవరణంలో ఉంచారని స్థానికులు చర్చించు కుంటున్నారు. ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి పాఠశాలను సందర్శించి సమగ్ర వివరాలు సేకరించి, పాఠశాల ఆవరణలో మొత్తం చెట్లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని నరికారు? వేర్లను నరికారా? కొమ్మలను నరికారా? అనుమతి తీసుకున్న చెట్లే నరికారా? ఇతర చెట్లు ఏమైనా నరికారా? అనే సమగ్ర వివరాలను ప్రధానోపాధ్యాయుల ద్వారా సేకరించిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ద్వారా తీసుకున్న వివరాలను స్థానిక ఎంఈఓ పై అధికారి అయిన డీఈవో కి పంపించారని వారు విచారించిన తరువాత తీసుకునే నిర్ణయాలను ఆదేశాలను మేము అమలు చేస్తామని అన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హామీ ఇచ్చారు. సెంటనరీ కాలనీ కి వచ్చిన ఆయనకు సోమవారం రిటైర్డ్ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పెన్షన్ కనీసం రూ.10వేలు ఉండాలని, ప్రతి సంవత్సరం పెన్షన్ పెంచేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. అలాగే హెల్త్ మెడికల్ కార్డు పై రూ.8 లక్షలు భార్య, భర్తలు ఇద్దరికీ సరిపోవని కనీసం రూ.50 లక్షలకు పెంచాలని కోరారు. ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గతంలో పార్లమెంట్ లో సింగరేణి పెన్షన్,ఇతర సమస్యల మీద మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాజేశం, చెల్లల జవహర్ యాదవ్, పట్నం సత్యనారాయణ కొండ సమ్మయ్య, తోట మొండయ్య, కట్కూరి శంకరయ్య, నూనె ఓదెలు, వేగోళపు మల్లయ్య, పొరెడ్డి వెంకటరెడ్డి, నక్క శంకర్, బోనాల మల్లయ్య, తోట శంకరయ్య, సుంక రాజయ్య, బుధరపు. మల్లయ్య, కుడిది బక్కయ్య, రేండ్ల బాలరాజు, నస్పూరి రాయమల్లు, పులి రాజేశం తదితర రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలి గ్రామపంచాయతీ తీర్మానం

**- వ్యతిరేకించిన కిరాణం,మద్యం,దుకాణాల యజమానులు**

**సూర్య, ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని అంబర్పేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దర్శనాల నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిలిపివేయాలని జనవరి ఒకటి నుండి అమలు చేయాలని తీర్మానించింది. అయితే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం కిరాణా షాపుల నిర్వాహకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించగా, నిబంధనలపై పాలకవర్గం, షాపుల యజమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

## నూతన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డిని సన్మానించిన కొత్తూరి స్వామి

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ని, పాలకవర్గ వార్డు సభ్యులను అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కొత్తూరి స్వామి మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డికి వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొడిమ్యాల గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీలు వీధి బల్బులు, చెత్త, ఎలాంటి సమస్యలు లేకుండా ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ బీజేపీ నాయకులు పెంట మల్లేశం పెంట రామయ్య కొత్తూరి సతీష్ సాయి నగేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రీజియన్ స్థాయి క్రికెట్ పోటీల్లో గెలిచి కళాశాల పేరు నిలబెట్టాలి

**- ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రీజియన్ స్థాయి క్రికెట్ పోటీల్లోను గెలిచి కళాశాల పేరును ఇనుమడింప చేయాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ క్రీడాకారులను ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ కోరారు. ఒక ప్రముఖ దినపత్రిక నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వరుసగా రెండోసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రికెట్ క్రీడాకారులను సోమవారం పేరుపేరునా అభినందించారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ మాట్లాడుతూ టోర్నమెంట్లో ప్రతి మ్యాచ్ లోను సునాయసంగా గెలిచారంటూ కొనియాడారు. ఇదే ఊపును భవిష్యత్తులో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లోను కనబర్చాలన్నారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి.

**- మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్.**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, సర్పంచ్ బంగారి రమేష్ లు అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆయా, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## లక్కమారి కాపు కుల సంఘం అధ్యక్షునిగా మల్లారెడ్డి.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామ లక్కమారి కాపు కుల సంఘం అధ్యక్షునిగా ముస్కు దేవయ్య మల్లారెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం లక్కమారికాపు కుల సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కొనసాగుతుందని వారు తెలిపారు. గ్రామ అధ్యక్షునిగా ముస్కు (దేవయ్య) మల్లారెడ్డి. ఉపాధ్యక్షులుగా అనుముల రాజిరెడ్డి (భీమాస్వామి)ప్రధాన కార్యదర్శి గా ముస్కు కొండల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పెంతల రమేష్, కోశాధికారి గా అనుముల చంద్రయ్య, సభ్యులుగా అనుముల సంజీవులు, ముస్కు బుచ్చయ్య,ముస్కు అంజయ్య, ముస్కు తిరుపతి, మేడిద లింగారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కొనుకటి మల్లారెడ్డి ,ముఖ్య సలహాదారులుగా మంద రాజిరెడ్డి ,ఆవుల (బక్కల) రామన్న , ముస్కు (దండ) రామన్న, అనుముల రాజిరెడ్డి, లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో అనుముల రాజు, ముస్కు సతీష్, మేడిద రామన్న, ముస్కు అనంతరెడ్డి, కొనుకొటి సంపత్, ముస్కు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ఘనంగా సందల్ ఉత్సవం ప్రారంభం.

**- భక్తిశ్రద్ధలతో పీర్ పహాడ్ ఉర్సు వేడుకలు.**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వెలసిన పీర్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు భక్తుల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉర్సులో భాగంగా నిర్వహించిన సందల్ ఉత్సవం గ్రామాన్ని భక్తిమయ వాతావరణంతో నింపింది. సంప్రదాయ పద్ధతుల ప్రకారం గ్రామంలో బ్యాండ్ భుజాలతో సందల్ ఊరేగింపును అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ ఉర్సు నిర్వాహకుల ఇంటి నుంచి ప్రారంభమైన సందల్ ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా సాగుతూ భక్తుల శ్రద్ధను చాటింది. ఊరేగింపు సాగిన దారి పొడవున భక్తులు సందల్‌కు పూలు సమర్పిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీర్ పహాడ్ దర్గా మహత్మ్యాన్ని స్మరిస్తూ భక్తులు తమ కోరికలు తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. హిందూముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ ఉర్సు వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి భావాన్ని చాటారు. సందల్ ఊరేగింపుతో బేగంపేట గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలిగింది. భక్తుల నినాదాలు, ప్రార్థనలు, భజనలు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఉర్సు ఉత్సవాలు సోమవారం వరకు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ మంథని చంటి,ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్, దర్గా నిర్వాహకులు ముజాయిద్, కట్ల శ్రీను, బాబా, దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దు...

**- రెండేళ్లయినా తట్టెడు మట్టిపోయని మంథని ఎమ్మెల్యే - కార్మికుల సొమ్మును ఫుట్‌బాల్ ఆటకు పెట్టిన రేవంత్‌రెడ్డి**

**- వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానన్న ఎమ్మెల్యేను ప్రశ్నించాలే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**సూర్య, సెంటినరీ కాలనీ**

ఏ పార్టీకైనా కార్యకర్తలే సుప్రీం అని, కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రామగిరి మండలం సెంటనరీకాలనీ సాయిరాం గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లిన కోవర్టులు అన్యాయం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలంటున్నారని, కానీ అసలు చర్యలు తీసుకునేది కార్యకర్తలేనని ఆయన అన్నారు. ఎవరిని సస్పెండ్ చేయాలన్నా కార్యకర్తలే చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలు తమ పవర్ మర్చిపోతున్నారని, నికాస్సైన కార్యకర్త ఉంటే నాయకుడు, పార్టీ, నాయకత్వం నిలబెట్టేందుకు పోరాడుతాడన్నారు. ప్రతి ఒక్కరిలో నిలదీసే, ప్రశ్నించే తత్వం వస్తే అసలు కోవర్టు అనే పదం ఉండదన్నారు. కాంగ్రెస్సోళ్లు పనిచేయరు చేసిన పనిని విమర్శిస్తుంటారని, కానీ వారిని నిలదీస్తే వెనకడుగు వేస్తారన్నారు. మనం నిలదీస్తామనే భయం లేకనే మనపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి రెండేళ్లు అయినా రామగిరి మండలంలో తట్టెడు మట్టిపోయలేదని, ఈ విషయంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఎమ్మెల్యేగా పుట్ట మధు నాలుగేళ్లు పనిచేస్తే దుద్దిళ్ల కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉంటుంది కదా అభివృద్ధి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ రక్తాన్ని ధార పోసి సింగరేణి సంస్థ మనుగడకు పాటుపడుతున్న కార్మికుల సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫుట్ బాల్ ఆట కోసం కోట్లు వెచ్చించాడని ఆయన విమర్శించారు. ఈ ప్రాంతానికి, ఇక్కడ కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి, ఇక్కడ పాలకులు ఏమైనా చేశారా అనిప్రశ్నించారు. మాసారు 283ఇండ్లకు పైసలు ఇప్పిస్తడని గల్లలు ఎగిరేసిన లద్నాపూర్ నాయకులు ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు పైసలు ఇప్పించాడో చెప్పాలన్నారు. వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని అలాంటి మాటలు విని మోసపోయారని ఆయన వాపోయారు. అర్థం చేసుకోకపోవడం, అమాయకత్వంతో మనం ఉంటే వాళ్లు రాజ్యాలు ఏలుతుండగా మనం బానిసలుగానే ఉంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాదేవ్‌పూర్‌లో సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు పోటీ చేస్తే అందులో ఓడిపోయిన రెబల్ ఇంటికిపోయి మంథని ఎమ్మెల్యే పరామర్శించారని ఆయన అన్నారు. అయితే గెలిచిన నాయకుడు, ఓడిన నాయకుడు మాసారు దేవుడు అంటున్నారని ఆయన వాపోయారు. ఇప్పటి వరకు రామగిరి మండలం లో క్రమశిక్షణతో పార్టీని నడిపిస్తున్నారని, రాబోయే రోజుల్లో సైతం కలిసికట్టుగా సమిష్టి తో ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం రత్నాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమపివీరావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్, మాదరబోయిన కుమార్, సర్పంచ్లు పల్లె ప్రతిమపివీరావు, మంథని చంటి, కొండవేని దివ్య-సుధాకర్, సుంకరి మహేష్, పుట్ట రాజన్న, మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారంలో స్పందించని కవిత ఇప్పుడు ప్రజలు గుర్తుకొచ్చారా

**- జాగృతి బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు సంగ్రామ్ సింగ్ ఠాకూర్**



**సూర్య, సిరిసిల్ల**

అధికారంలో ఉన్నప్పుడు స్పందించని జాగృతి అధ్యక్షురాలు కవిత ఇప్పుడు ప్రజలు గుర్తుకొస్తున్నారని జాగృతి మాజీ రాష్ట్ర కన్వీనర్, జాగృతి బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు సంగ్రామ్ సింగ్ ఠాకూర్ ప్రశ్నించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాగృతి మాజీ రాష్ట్ర కన్వీనర్ సంగ్రామ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో 20 సంవత్సరాల క్రితం పిడికెడ్ మందితో మొదలైన తెలంగాణ జాగృతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సహకారంతో జాగృతి అంచలంచెలుగా ఎదిగిందని గుర్తు చేశారు.బడుగు బలహీనవర్గాల కార్యకర్తల కృషితో కల్వకుంట్ల కవిత అధికారం వచ్చిన తర్వాత అందలమెక్కి,అధికార గర్వంతో కార్యకర్తల భుజాలను తొక్కి విలాసవంతమైన జీవితం అనుభవించి,తన గురించి పని చేసిన కార్యకర్తలను మరిచి,అప్పుడు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా ఈరోజు తన ఉనికి చాటుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనం బాట అనే కార్యక్రమంతో రావడం సిగ్గుచేటని అన్నారు. కవిత ఎక్కడికి వెళ్లిన ప్రజల నుండి స్పందన లేకపోవడంతో గుడిలోకి పోతే భక్తులతో హాస్పిటల్ కి వెళ్తే రోగులతో స్కూల్ కి వెళ్తే విద్యార్థులతో కలిసి మాట్లాడితే ఆదరణ వచ్చినట్ల అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు నేరెళ్ల బాధితులను కొట్టించిన మీరు ఇప్పుడు వాళ్లపై ప్రేమ కొలుకబోస్తూ రావడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అనేక మంది మహిళలకు అన్యాయం జరిగిన ఏనాడు స్పందించని కల్వకుంట్ల కవిత ఇప్పుడు మహిళా ఉద్దరణ కోసం వస్తున్నానని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో చొక్కాల చందు,గడ్డి మల్లేశం,వంగ పరుశురాం, వల్లేపు రఘు,చేరపల్లి సతీష్,సుధాకర్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలి

**- బోల్గం నాగరాజు గౌడ్**



**సూర్య, సిరిసిల్ల టౌన్**

మల్కపేట్ రిజర్వాయర్ నుంచి తక్షణమే నీటిని విడుదల చేయకపోతే సుమారు 1000 ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చిన్నబోనాల, ముష్టిపెల్లి, పెద్దబోనాల గ్రామాలకు చెందిన రైతులతో కలిసి,కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ కింద నిర్మించిన మల్కపేట్ రిజర్వాయర్ నుంచి సంబంధిత గ్రామాల చెరువులను వెంటనే నింపాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 6ఉ7 సంవత్సరాల క్రితం మల్కపేట్ రిజర్వాయర్ నుంచి దిగువ ప్రాంతాలకు నీరు విడుదల చేయడానికి కాలువల నిర్మాణం కోసం రైతుల వద్ద నుంచి భూములు సేకరించినప్పటికీ, కాల్వల పనులు ఇప్పటికీ అసంపూర్తిగా ఉండిపోయిందని అన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా రైతులకు నేటికీ సాగునీరు అందని దయనీయ పరిస్థితి నెలకొని ఉందని తీవ్రంగా విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ కింద కోట్ల రూపాయల ప్రజాధనంతో మల్కపేట్ రిజర్వాయర్ నిర్మించినప్పటికీ,సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నబోనాల,పెద్ద బోనాల,ముష్టిపెల్లి గ్రామాల చెరువులకు నీరు అందకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ చెరువులపై ఆధారపడి దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పంట సాగు జరుగు తుండగా,పంట కోతకు వచ్చే కీలక సమయంలో నీరు అందకపోతే రైతుల సంపత్రాంత ఆదా యం పూర్తిగా నాశనం కావడం ఖాయమని హెచ్చరించారు. కేవలం పంట సమస్య మాత్రమే కాకుండా,వేలాది రైతు కుటుంబాల జీవనాధార సమస్య అని స్పష్టం చేశారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి మల్కపేట రిజర్వాయర్ నుండి నీటిని దిగువన ఉన్న చెరువులకు విడు దల చేసేందుకు కాలువల నిర్మాణం పూర్తి చేయాలని నాగరాజు డిమాండ్ చేశారు.

## మెడికల్ కార్డు అందజేత



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించి, డిసెంబర్-31న ఉద్యోగ విరమణ పొందిన నరేంద్ర సుధాకరరావు కు సోమవారం జీఎం కార్యాలయం నందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందిన వారికి సింగరేణి సంస్థ సిపిఆర్ఎంఎస్ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం) క్రింద ఇచ్చే మెడికల్ కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఉన్నారు.



## అహ్మద్‌పుర చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని అహ్మద్‌పుర చౌరస్తా, కాలీమ్ హోటల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ కలీం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, డీసీసీ అర్బన్ కార్పొరేషన్ అధ్యక్షులు వి. అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రా సత్యప్రసన్న వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సిరిపురం లావణ్య హాజరయ్యారు.అలాగే మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ అలీ, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, అబ్దుల్ రెహమాన్, దిలీప్, అమీర్, వాసు, రోళ్ల సతీష్, అనిల్, చింతల కిషన్, ఇమ్రాన్, ఆసిఫ్, వాజిద్, సాదిక్, శరణ్య గౌడ్, కవిత గౌడ్, నాగప్రసాద్, మనోజ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ నగరంలోని మంకమ్మతోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావ రణ పరిరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు, బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన గాలి, నీరు పొందే హక్కు ఉందని, ఆర్టికల్ 51ఏజి ప్రకారం పర్యావరణాన్ని కాపాడటం పౌరుల కర్త వ్యమని తెలిపారు.వాయు కాలుష్యం, పొగమంచు నివారణ చర్యలు, పర్యా వరణ నిబంధనల ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు, ఉచిత న్యాయ సహా యం గురించి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, చెట్ల పెంపకంతో పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గొట్టె ప్రమోద, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో పోషణ అభియాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ములకలపల్లి, ఆదర్శనగర్, మల్లికార్జున్ నగర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత-సాయి కుమార్ ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, ఉప సర్పంచ్ గద్దం రాజ మహేందర్, వార్డు సభ్యులు పులి ప్రవళిక, బండి శంకర్, సొప్పరి సంతోష్ కుమార్, అంగన్వాడీ టీచర్ స్వప్న, శారద, ఆశా వర్కర్ రాజేశ్వరి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంతోపాటు,మండలంలోని వివిధ గ్రామాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని గాంధీ చౌక్,అంగడి బజార్,భూపతిపూర్,మూటపెల్లి,ఇటిక్యాల్,ఒడ్డె లింగాపూర్,కొత్తపేట్,బోర్నపల్లి, రామాజీపేట, మైతపూర్ గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయికల్



పట్టణంతో పాటు గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజల మనిషి గా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,యూత్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు నాయకులు కొయ్యెడి మహిపాల్,బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్,షాకీర్, మున్ను,కడకుంట్ల నరేష్,బత్తిని భూమయ్య, కొమ్ముల ఆది రెడ్డి,తలారి రాజేష్,మండ రమేష్,కొత్తపెల్లి గోపాల్, చింతలపల్లి గంగారెడ్డి,మాలోతు ప్రసాద్,అశోక్,రాజారెడ్డి, మోబిన్, మసూద్, షంషీర్, రాకేష్,శివ,రాజీవ్,బోదాసు జలపతి, బొంగోని భూమాగౌడ్,ఆనంద్,కటకం సాయి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి ప్రొఫెసర్ డా ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ నిత్యన్న దానం చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్..

**సూర్య బోయినపల్లి..**



చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలం గుండన్నపల్లి లో కరీంనగర్ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి ప్రొఫెసర్ డా ప్రసన్న హరికృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలలో గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్, గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నదానం సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మడ్డి శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శి కోల రాజేశం గౌడ్ లు పాల్గొని మెమెంటో అందజేసి జన్మదినశు భాకాంక్షలు తెలియజేశారు..అనంతరం బీసి ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ బాల లక్ష్మ గౌడ్ ను ఆత్మీయంగా కలిసి పలకరించరు.

## యూత్ పెరిక సంఘ అధ్యక్షునిగా మర్రి శ్రీనివాస్.

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక యూత్ పురగిరి క్షత్రియ పెరిక సంఘ కార్యవర్గ ఎన్నిక సోమవారం రోజున ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా మర్రి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మేడిశెట్టి సతీష్, మైదం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా తిప్పని సతీష్ కోశాధికారిగా మర్రి సాయికుమార్ కార్యవర్గ సభ్యులుగా మర్రి సందీప్ మర్రి తిరుపతి మరి నవీన్ తిప్పని శ్రీకాంత్ పోతరాజు విజయ్ కట్ట అజయ్ లింగాల సృజన్ లక్కర్స్ సాగర్ కార్కురి సురేష్ లను యూత్ పెరక సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పులి సత్యం, వార్డు సభ్యులు మర్రి రమేష్ ఈర్నం జల- బాబులను అలాగే నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మండలంలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ డపీజీ కళాశాల వాలెంటీర్స్ తో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం ను సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గంట రమేష్ విచ్చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థి దశ నుండే సమాజసేవ నేర్చుకోవాలి, చదువుతో పాటు సమాజాన్ని చదవాలి, ఏలాంటి లాభాపేక్ష లేకుండా చేయడమే సమాజ సేవ అని అన్నారు . గ్రామంలో పెన్షన్ రాని వారు, ఓటరు లిస్టు లో పేరు నమోదు కానివారి ని సర్వే ద్వారా గుర్తించాలని తెలిపారు. మధ్యాహ్నం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ అవరరణలో కలుపు మొక్కలు తీయడం ,పరిసరాలను శుభ్రం చేశారు.

## రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**




శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు.ఆదివారం రోజున +ూజీఖ–ౖఖ ఖూాౣుజు–ఙూ అసోసియేషన్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గోదావరిఖని లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో ఎ. ఘన శంకర్ (3వ తరగతి),వా. శ్రీయశ్ (3వ తరగతి),జీ. పవన్ తేజ్,ఖ. దేక్షత,ఎ. ఆశ్రిత్ (5వ తరగతి) విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా తేదీ 05-01-2026 న పాఠశాలలో ప్రత్యేక ప్రశంసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, విద్యార్థులను అభినందిస్తూ, క్రమశిక్షణతో పాటు క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గూళ్ళ మానస, కరాటే మాస్టర్ నాగరాజు , ఇన్‌చార్జ్ అశోక్ పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు.

**- డిపిఓ వీర బుచ్చయ్య.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గ్రామ కార్యదర్శిలను మరియు సిబ్బందిని హెచ్చరిం చారు. సోమవారం ఆయన ముందుగా గుండారం గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫైళ్లను తనిఖీ చేసి వివరాలను గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ కార్యదర్శులచే మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. ముఖ్యంగా మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన నల్ల బిల్లులు ఇంటి బిల్లులు 100 శాతం వసూలు చేయాలని పేర్కొన్నారు. పనులపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ సౌమ్య, గ్రామ కార్యదర్శిలు అల్వాల మారుతి, అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, ఝాన్సీ రాణి, జంజర్ల అమల, సూది రెడ్డి ప్రవళిక, సాయి శ్రీ, ఆమీన భాను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ విండో చైర్మన్ మ్యాక సమ్మయ్య గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం హిమ్మత్ నగర్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణం తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి**

**సూర్య, శంకరపట్నం**



సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి సూచించారు. శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్ఐ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ మోసాలు, సైబర్ బెదిరింపుల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన జాగ్రత్తలను వివరించారు. గుర్తు తెలియని కాల్స్, లింకులు, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటిపి లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజే యవద్దని తెలిపారు. యువత ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఇలాంటి అలవాట్ల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలను వివరించారు.సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన నిజ నిర్ధారణ కమిటి నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ గుట్టల ప్రాంతంలో ఏర్పాటు చేయ తలపెట్టిన డంపింగ్ యార్డ్ స్థలాన్ని సోమవారం నిజ నిర్ధారణ కమిటి నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయ సంకల్పించిన స్థలమును పరిశీలించి పరిసర ప్రాంతాల ప్రజలతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఎలాంటి పరిస్థితులు రానున్నాయో వారు పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల జరిగే నష్టాలను గురించి కూలంకషంగా చర్చించి అధికారులకు నివేదిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటి నాయకులు జేఏసి చైర్మన్ ఆవునూరు సమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, పి. ఈశ్వర్ రెడ్డి, బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక నాయకులు భీమోజు సదానందం, సాదుల రవీందర్, పొడిశెట్టి వెంకటరాజశీ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి. ఖాళీదు హుస్సేన్, వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## యూరియా టోన్ల కోసం రైతుల ఎదురుచూపు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా టోన్ ల కోసం రైతులు ఎదురు చూడ సాగారు. ఎన్నడూ లేనట్లు గత సంవత్సరం నుండి యూరియా కొరతతో రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు. యూరియా కోసం ఏకంగా తమ పనులను పక్కకు పెట్టి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద టోన్ల కోసం పడికాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని రైతులు బాహాటంగానే విసిగిపోతున్నారు. రైతులకు కావాల్సిన యూరియాను ముందే అంచనా వేసి సరఫరా చేస్తే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, ఇలా యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడేది కాదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికార యంత్రాంగం ఒక పటిష్ట ప్రణాళికతో యూరియా కొరత లేకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికల పై రాజకీయ నాయకులతో సమావేశం

**సూర్య, హుజురాబాద్**



త్వరలో జరగనున్న మున్సిపాలిటీ రెండో విడత సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారితో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో ఉన్నవి 30 వార్డుల ఓటరు జాబితా ముసాయిదాలు తయారు చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల కోసం సోమవారం వరకు గడువు విధించారని, పలు దరఖాస్తులు సైతం వచ్చాయని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారమే రిజర్వేషన్లు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, సిపిఐ నాయకులు రాజు, అనిల్, సైదిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం...

**- తప్పు చేస్తే నిలదీసేది నికార్సైన కార్యకర్తనే - నాడు పదేళ్లు నేడు రెండేళ్లలో ఏం చేయని దుద్దిళ్ల శ్రీధర్**
**- ఎప్పుడు పైసలే గెలుస్తాయంటే మనం పోటీ చేయడమెందుకు - కమాన్‌పూర్‌లో నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాలి**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్సైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. అయితే మంథని నియోజకవర్గంలోమాత్రం ఏండ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని దుద్దిళ్ల శ్రీధర్ కోరుకోడని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నారని, గతంలో గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా



గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టరన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పోటీ పడి లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయారని ఆయన వాపోయారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకనిప్రశ్నించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు వేయి ఇచ్చి పది నుంచి యాభై లక్షలు ఇచ్చి లీడర్లు కొన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు కూడా ఇచ్చే అవకాశం ఉందన్నారు. అధికారంలో లేనప్పుడే వంద కోట్లు పెట్టిన మంథని ఎమ్మెల్యే ఇప్పుడు హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టిదోపిడి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పైసలు గెలుస్తామని అనుకుంటే ఎమ్మెల్యేగా పోటీ చేయడం దేనికన్నారు. కమాన్‌పూర్ మండలం ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రెండేళ్ళ కాలంలో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాలన్నారు. 2009 నుంచి 2014 వరకు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండి మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కానీ తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఆదివరహాస్వామి దేవాలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం మొదలు చుట్టూ రహదారి నిర్మాణం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదాల మీద అవగాహన కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.ముఖ్యంగా రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.మైనర్ పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడప నివద్దని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడప కూడదని అలా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎండి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, బెల్టులు, ఐడీ కార్డుల ఉచిత పంపిణీ

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మానేరు లయన్స్ క్లబ్ దాతలు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గంటకు 100 లీటర్ల శుద్ధ జల సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్‌తో పాటు 220 మంది విద్యార్థులకు బెల్టులు, 220 ఐడెంటిటీ కార్డులను ఉచితంగా అందజేశారు. సుమారు రూ.60 వేల విలువైన ఈ సామగ్రిని విద్యార్థులకు అందించడం జరిగింది.మినరల్ వాటర్ ప్లాంట్‌ను 320జి గవర్నర్ లయన్ కోదండ రాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, ఉప సర్పంచ్ పొలం మల్లేష్, జిల్లా ట్రెజరర్ గాలిపల్లి వెంకట్, క్లబ్ సెక్రటరీ కృష్ణ, జిల్లా క్లబ్ ట్రెజరర్ సంద రాజశేఖర్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రెడ్డి, ఉపాధ్యాయులు రేవెల్లి తిరుపతి, సత్యనారాయణ, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా అవకతవకలపై కమిషనర్‌కు వినతులు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో ఓటర్ జాబితాల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ముగ్గురు నేతలు మున్సిపల్ కమిషనర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. స్థానిక 47 పాతది37 కొత్త డివిజన్ షాషాబీ స్ట్రీట్‌లో ఒకే వ్యక్తి పేరిట రెండు, మూడు ఓట్లు, స్థానికులు కాని వారి పేర్లు చేర్చారని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, కాంటెస్టింగ్ కార్పొరేటర్ ఎండీ. మేరాజోద్దీన్ ఫిర్యాదు చేశారు. అలాగే 28వ డివిజన్ కిసాన్నగర్‌లో వాస్తవానికి తక్కువగా ఉన్న ఎస్టీ (లంబాడి, ఎరుకల) జనాభాను అధికంగా చూపడంతో రిజర్వేషన్ మారే ప్రమాదం ఉందని చాడ ఆనంద్ వినతిపత్రంలో పేర్కొన్నారు. 43వ డివిజన్ గోదాంగడ్డ ప్రాంతంలో డబుల్ ఓట్లు, బోగస్ ఓట్లు భారీగా ఉన్నాయని కాంటెస్టింగ్ కార్పొరేటర్, సామాజిక కార్యకర్త ఎం.ఏ. గఫ్ఫార్ ఆరోపించారు.ఈ మూడు డివిజన్లలో ప్రత్యేక సర్వే నిర్వహించి బోగస్, డబుల్ ఓట్లను తొలగించి సరిచేసిన తాజా ఓటర్ జాబితాను విడుదల చేయాలని వారు కోరారు. చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులు, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## రేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలంటూ ఆర్డీవోకు వినతి

**సూర్య, మల్యాల**



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో రేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని మ్యాడం పల్లి ఉప సర్పంచ్ క్యాార మల్లేష్ యాదవ్ కు సోమవారం ఆర్డీఓ మధుసూదన్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామంలో 726 రేషన్ కార్డులు ఉన్నప్పటికీ ఒకే కేంద్రం ఉండడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని రెండవ కేంద్రం ఏర్పాటు చేయాలని మల్లేష్ వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## శివంగలపల్లి లో చిరుత సంచారం

**- మేకల మందపై దాడి ,ఆందోళనలో గ్రామస్తులు రైతులు**

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం శివగలపల్లి గ్రామం లో మేకల మందపై చిరుత దాడి ఘటన మండలంలో కలకలం రేపుతుంది. శివంగలపల్లి అటవీ శివారు ప్రాంతంలో ఉన్న మేకల మందపై చిరుత దాడి చేయడంతో అక్కడే ఉన్న మేకల కాపరి బొడ్డు శంకర్ అరవడంతో మేకను వదిలేసి అడవిలోకి వెళ్లిపోయింది. మరిమర్ల ఘటన మరువక ముందే శివంగలపల్లి లో మరోసారి దాడి చేయడంతో గ్రామస్తులు మండల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవలే పోతిరెడ్డి పల్లె శివారులో చిరుత లేక దూడపై దాడి చేసి చంపినట్లు సమాచారం.. చిరుత వరుస దాడులతో రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర భయాందోళన గురవుతున్నారు. శివంగలపల్లె ఘటనలో చిరుత దాడి చేసినట్లు గుర్తించామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ లాల్ తెలిపారు. ప్రజలు అటవీ శివారు ప్రాంతాల్లో పశువులను, జీవాలను ఉంచవద్దని సూచించారు. మండలంలోని ఈ అటవీ ప్రాంతంలో సుమారు 6 కు పైగా చిరుతపులులు ఉన్నట్లు తెలిపారు. శివ ప్రాంతాల్లోని పొలాలకు వెళ్లేటప్పుడు రైతులు ఒంటరిగా వెళ్లవద్దని, రాత్రి సమయంలో పొలాలకు వెల్లవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఎస్ఓ సూచించారు. శివంగలపల్లి అటవీ శివారు లో బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ఉందని, ఈ ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. ఎప్పుడు ఏం జరుగుతుందో ని ప్రజలు ప్రయాణికులు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు చిరుత పులుల నుండి ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలకు కోరుతున్నారు.



## కోనరావుపేట మండల నూతన సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల నిజామాబాద్‌లోని మండల కుమ్మర సంఘ భవనంలో కోనరావుపేట మండలానికి చెందిన 28 గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పై ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి పాల్గొని నూతన సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మండల కుమ్మర సంఘ క్యాలెండర్‌ను అతిథులు ఆవిష్కరించారు.వివిధ పార్టీల మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తరపున షేక్ ఫిరోజ్ పాషా, బీఆర్ఎస్ తరపున మల్యాల దేవయ్య, బీజేపీ తరపున మిర్యాలకర్ర బాలాజీ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం సభ్యులు వంగపల్లి శ్రీనివాస్, వంగపల్లి దేవరాజు, యూత్ రాము, శోభన్ బాబు, పరశురాములు, రాజయ్య, అంజయ్య, భూమలింగం రవి, వివిధ గ్రామాల అధ్యక్షులు, నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

## విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ**

**సూర్య, కోనరావుపేట**



ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పది లో ఉత్తమ ఫలితాలు సాధించాలని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్కర్ బాలాజీ సూచించారు. సోమవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మోదీ కానుకగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే టెన్త్ విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు స్కూలుకు సమయానుకూలంగా వచ్చేందుకు సైకిల్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అలాగే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ టెన్త్ విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజు ను చెల్లించారని గుర్తు చేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీహరి, ఉప సర్పంచ్ లంబరాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, దుర్గం దిలీప్, జవాజి తిరుపతి గౌడ్, జయశ్రీ, శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేదలకు సంక్షమ పథకాలు అందజేయాలి

## - ప్రజావాణిలో కలెక్టర్‌కు ఓసి జేఏసీ నాయకుల వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అగ్ర వర్ణాలోని పేదలకు ప్రభుత్వ సంక్షమ పథకాలు వర్తింపజేయాలనీ ఓసి జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఓ.సి.జెఏసీ నాయకులు ఓ.సి వర్గాలకు సంబంధించిన పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈనెల 11న వరంగల్‌లో నిర్వహించనున్న ఓసి ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలనీ కోరుతూ జగిత్యాల వైశ్య భవన్ లో ఓసి నాయకుల సన్నాహాక సమావేశం నిర్వహించి అనంతరం నాయకులు కలెక్టరెట్‌కు వెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓసి



జేఏసీ నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి, అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల రాజేందర్ శర్మలు మాట్లాడుతూ రాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఓ.సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఓ.సి కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.ఓ.సి వర్గాలకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా జనరల్ స్థానాల్లో ఓసి అభ్యర్థులే పోటీచేసేలా రాజ్యాంగ సవరణ చేయాలనీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ డబ్ల్యూఎస్ సర్టిఫిట్లు ఓసిల్లోని ప్రతి విద్యార్థికి విద్య, ఉద్యోగాల్లో సహాయం పడేలా ఉండాలన్నారు.ఓ.సి వర్గాలకు చెందిన 10 శాతం ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫిట్ల జారిలో జగిత్యాల జిల్లాలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిబంధనల మేరకు వెంటనే జారీ చేయాలనీ కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో నాయకులు దేవరాశెట్టి జనార్దన్, మోతే ఉమాపతి శర్మ, ప్రసాద్ రావు, బండ పెల్లి చంద్రశేఖర్, రేణికుంట శ్రీనివాస్, అ్ననపల్లి కాశినాథం, అయిల్నేని స్వప్న, వెంకటేశ్వర్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

## - సీనియర్ దంతవైద్య నిపుణులు, ఇంప్లాటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్

## - టాస్క ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల అర్బన్**

వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాలను చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రం బ్రహ్మణవాడలో ఉన్న అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్య శాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్లకు,సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యల పరిష్కారముపై అవగాహన కల్పించారు.పలువురికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ళు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుంచి 40 శాతం మంది ఉంటారన్నారు.నోటి ఆరోగ్య సంరక్షణ ను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయని, వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుంద న్నారు.



నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోతే వయసుపై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతాయన్నారు. ధీన్తో ఆహారాన్ని సరిగా నమిలితినలేని పరిస్థితి ఉంటుందన్నారు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తుంటాయని,ఈ సమస్యలకు ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ దంతాలను అమర్చవచ్చన్నారు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడు వస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజసిద్ధంగా అమరుతాయని చెబుతూ పిల్లలకు, పెద్దలకు కలుగుతున్న పలు దంత సమస్యల పరిష్కారాలను సూచించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సి హన్మంత రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షలు పూసాల అశోక్ రావు, ఎం.డి.యాకూబ్, ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, కే.సత్యనారాయణ, కట్ట గంగాధర్,నాయిని సంజీవ రావు, బొబ్బటి కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు మానాల కిషన్,కార్యదర్శి సింగం గంగాధర్,గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే జీవన రక్షణ విద్యార్థులే మార్పుకు దూతలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాస వారోత్సవాలలో భాగంగా, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి కీలక భద్రతా సందేశం అందించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, విద్యార్థులు కూడా ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళనకరమని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రోడ్డు దాటేటప్పుడు నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణా



లుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. విద్యార్థుల జీవితం అమూల్యమైనదని, వారు దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ.. రోడ్డు ఉపయోగించే సమయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ఎడమ వైపు నడవడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వంటి నియమాలు కచ్చితంగా పాటించాలని హితవు పలికారు. ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాన్ని శాశ్వతంగా మార్చగలదు అని హెచ్చరిస్తూ, రోడ్డు భద్రతను జీవితంలో భాగంగా మార్చుకుని కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. జగిత్యాల జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రోడ్డు భద్రత దూతలుగా మారి అవగాహనను మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు వెంకన్న, అభిలాష్ రియాజుద్దీన్, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు జానకి, రాము, కవితతో పాటు విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

**సూర్య బోయినపల్లి**

డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు సోమవారం జన్మదినం సందర్భంగా స్తంభంపల్లి సర్పంచ్ బొంగోని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో హరికృష్ణ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అక్కనపల్లి ఉపేందర్, చింతలకోటి శ్రీనివాస్ గౌడ్, చంద్రగిరి వెంకటేష్ ,బొంగోని శ్రావణ్ కుమార్ గౌడ్, గంగాధర తిరుపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం పరమార్శ.

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఆ కుటుంబాన్ని సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పరమార్శించారు. వంతడుపుల మాజీ సర్పంచ్ కట్ట వెంకట్ రెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, పలువురు నాయకులు, మొహమ్మద్ అలీ.సలావుద్దీన్ తో పాటు తదితరులున్నారు.



## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**సూర్య,రాయికల్**



మున్సిపల్ ఎన్నికల వార్డుల వారిగా ఓటరు లిస్టుపై మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ ఇల్లు ఉన్న వార్డులో కాకుండా వేరే వార్డ్‌లో ఓటరుగా నమోదైతే, నివాసమున్న ఇంటి వార్డులకు ఓటర్ గా మార్పు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.అలాగే ఆధార్ కార్డు,ఓటర్ ఓటర్ లిస్టుపై ఉన్న హౌసింగ్ నెంబర్ ప్రకారంగా వార్డుల్లో ఓటరుగా నమోదు చేయడం జరిగిందన్నారు.ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని ఆయన పార్టీల నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**



మండల సర్పంచ్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కల్లూరు అంజయ్య మాజీ సర్పంచ్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇటీవలే నూతనంగా ఎన్నికైన కోరుట్ల మండల సర్పంచులను ఉప సర్పంచ్లను కల్లూరు గ్రామంలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన నూతన ప్రజాప్రతినిధులను సన్మానించినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్పరాజపూర్ పైడిమడుగు మోహన్ రావు పేట ఐలాపూర్ యూసఫ్ నగర్ అన్ని గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించడం జరిగిందని అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల ఎంపీడీవో ఆర్ రామకృష్ణ మండల అధికారులు పాల్గొన్నారు.

## బస్సు కొరకు కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన వార్డు సభ్యులు

**సూర్య,రాయికల్**

కోరుట్ల రాయికల్ బస్సు ను మహితాపూర్ గ్రామంలో నుండి నడపాలని జిల్లా కలెక్టర్‌కి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. కోరుట్ల డిపో బస్సులు కోరుట్ల,రాయికల్ వైపు బస్సులు ప్రతి బస్సు మహితాపూర్ గ్రామంలోని గుండం మీదిగా అంబేద్కర్ నుండి మెయిన్ రోడ్డు నుండి రాయికల్ కొరకు వెళ్ళవచ్చని తెలిపారు.మహితాపూర్ గ్రామ ప్రజలు నిత్యం రాయికల్,పైడిమడుగు,కోరుట్ల, మెట్ పల్లి,నిజామాబాదు వరకు వెళ్లి వస్తు ఉంటారని, ప్రయాణికులు కొంత మంది రాత్రి అవుతున్ననందున రాత్రి వేళలో బస్సు స్టేజి వద్దనే దింపడంతో,అక్కడి నుండి చీకటిలో గ్రామంలో రావడానికి కొరకు అరకిలో మీటర్ నడిచి రావాలంటే ప్రయాణికులు భయఆందోళనకు గురి అవుతున్నారని కలెక్టర్‌కి విన్నవించినట్లు తెలిపారు.అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దాదాపు అరవై కి పైగా ఉండటం తో అట్టి ఇండ్లకు ప్రభుత్వం వెంటనే ఉచితంగా ఇసుకను సబ్సిడీ కింద టేకు కర్రను అంద చేయాలనీ,గ్రామ వార్డు మెంబర్లు అనుమల్ల రమ,నేమిల్ల లత,బుస గంగ మల్లయ్యలు కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు.వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమల్ల సత్యనారాయణ,నేమిల్ల స్వామి రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా దామోదర్ శర్మ జయంతి వేడుకలు

### - పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన (కుమారుడు) ఉప సర్పంచ్

**సూర్య. ఇల్లంతకుంట**



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పురోహితుడు కీర్తి శేషుడు మూగు దామోదర శర్మ 75వ జయంతిని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తన కుమారుడు ఉపసర్పంచ్ ముగురాజ శర్మ నేతృత్వంలో ఇల్లంతకుంట గాంధీ సమీపంలో ఉచిత శుద్ధ జల ప్లాంట్ ఆవిష్కరించారు. అదేవిధంగా ఎల్లమ్మ ఆలయంలో గ్రామస్తులకు మండల ప్రజలకు అన్నదాన ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, ఒగ్గు నర్సయ్య యాదవ్, తో పాటుగా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు,పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో తురక కాశీల ప్రస్తావన...

**- సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం - ఫలించిన రాష్ట్ర అధ్యక్షుడి కల**

**- ఎమ్మెల్సీకి కృత్ఞతలు తెలిపిన రాష్ట్ర నేతలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాష్ట్రంలో తురక కాశీల సమస్యలు, వారికి కల్పించాల్సిన భద్రతా సౌకర్యాలపై సోమవారం నాడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గళం విప్పారు. ఎన్నో ఏళ్లుగా దుర్భర జీవనాన్ని అనుభవిస్తున్న తురక కాశీల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ కల ఫలించింది. తెలంగాణ తూరక కాశ రాష్ట్ర కమిటీ ఏర్పాటు జరిగిన నాటి నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు తురక కాశల అభివృద్ధికై, తమ సమస్యల పరిష్కారానికి అధికార ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డిల్లీ వెళ్ళి అక్కడి ఎంపీలను కూడా కలిసారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సైతం కలిసి తమ సమస్యలను వారికి తెలుపుతూ అసెంబ్లీలో ప్రస్తావన తీసుకురావాలని ఎన్నోసార్లు వేడుకున్నారు. కానీ ఆశించినంత ఫలితం కనిపించలేదు. ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ ఆధ్వర్యంలో తురక కాశ నాయకులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను తమ సమస్యలను క్లుప్తంగా వివరించగా నాడు తుర్కకాశ సమస్యలపై కచ్చితంగా అసెంబ్లీలో గలం విప్పుతానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం జరిగిన అసెంబ్లీ లో తురక కాశల గురించి మాట్లాడారు. తురక కాశీలకు కల్పించాల్సిన ప్రాథమిక వసతులు, కార్మికుల జీవన భద్రత, సంక్షమ పథకాలు, ప్రమాద బీమా, 50 సంవత్సరాలు నిండిన తుర్కకాశ కార్మికులకు ఆసరా పెన్షన్ మంజూరీ తో పాటు సామాజిక భద్రత వంటి అంశాల పై ప్రస్తావించారు. దీంతో యావత్ తురక కాశీలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు.

**- శాసన మండలిలో ప్రతిధ్వనించింది ఎమ్మెల్సీ గళం**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్**




అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తురక కాశీల తరపున మాట్లాడిన మాటలు శాసన మండలి లో ప్రతిధ్వనించాయి. ఇప్పటి వరకు తమను ఓటు బ్యాంకుగా వాడుకున్న నాయకుల తప్ప, తమ గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక నాయకుడు నెల్లికంటే సత్యం మాత్రమే. వారికి తురక కాశ సంక్షమ సంఘం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

## జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

**సూర్య, మంథని**



హనుమకొండ జిల్లా పరకాల మయూరి గార్డెన్‌లో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు సికో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మంథని మరియు దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్స్ మరియు క్యాడేట్స్ కథ మరియు కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనపరిచి బంగారు పథకాలు తొమ్మిది, మరియు 21 వెండి పథకాలు సాధించారు.బంగారు పథకాలు సాధించిన జోగుల అభిరామ్, మాచర్ల శివ, వాసంశెట్టి ఉదయ్ కుమార్, ఎలివేణి నిషిత్, జడగాల మనస్వి, శాన్వి, అరణ్య,సహస్ర, అక్షత తోపాటు కేసరి సహస్ర, అంజలి, వైష్ణవి, బి సహస్ర, వెండి పథకాలు సాధించిన వారిని శిటోరియు షికో కాయి కరాటే మరియు కియో ఇండియా అధ్యక్షులు పి భరత్ శర్మ, తెలంగాణప్రతినిధి పాలకుర్తి పాపయ్య, కార్యనిర్వాహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజర్ మాడ సంపత్, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి, కోశాధికారి మల్లికార్జున గౌడ్, దర్యా పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, శిక్షకులు జడగల శివాని, ఇన్స్ట్రక్టర్స్ రామ్ శెట్టి జయకృష్ణ, నాగెల్లి రాకేష్, కావేటి శివ, గణేష్లు అభినందించారు.

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణి

**సూర్య, ఎలిగేడు**



మండలం లోని నారాయణ పల్లి గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశు వైద్యురాలు ఝూన్సీ తెలిపారు.అందు లో భాగంగా 120 పశువులు, మేకలు, జీవాలకు నట్టల నివారణ మందులు అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లత - శ్రీనివాస్, గోపాల మిత్ర సమ్మయ్య, అసిస్టెంట్ శంకర్, గ్రామ ప్రజలు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లి లో గొర్రెకు నట్టల నివారణ మందుల పంపిణి

**సూర్య, ఎలిగేడు**



మండలంలోని లాలపల్లి గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువైద్యురాలు ఝూన్సీ తెలిపారు.అందు లో భాగంగా 550 పశువులు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి,గోపాలమిత్ర సమ్మయ్య, గ్రామ ప్రజలు,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి

**- అన్ని ఏరియాల జీఎంలకు డైరెక్టర్‌ల సూచన**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షంచారు. ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బదావత్ వెంకన్న జాదవ్, జనరల్ మేనేజర్ (సీపీపీ)ఎ.మనోహర్, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్ మరియు మార్కెటింగ్)టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పెన్షన్ బకాయిల సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



రిటైర్మెంట్ అయినప్పటికీ నెలలు గడుస్తున్నా పెన్షన్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం దారుణమని పెన్షన్ బకాయిల సాధన కమిటీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి విమర్శించారు. రిటైర్మెంట్ పెన్షన్ బకాయిల సాధన కోసం సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెన్షన్ దారులు వెళ్లేందుకు సిద్ధమైన సందర్భంలో జగిత్యాల జిల్లా పెన్షన్ బకాయిల సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం రామ్ రెడ్డిని జగిత్యాల పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకుని సోమవారం వదిలిపెట్టారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యమాన్ని అణచివేసే భాగంలో పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్లోనే ఉంచడం విచారకరమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, దీన్ని తీవ్రమైన చర్యగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు మాకు రావాల్సిన డబ్బులను 40 సంవత్సరాల కాలం సర్వీస్ చేసి దాచుకున్నావేనని, ఆ డబ్బులు ఇవ్వక పోవడంతో ఇప్పటికే దాదాపు 40 మంది పెన్షనర్లు చనిపోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నామని చెబుతూ ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకొక తప్పదని రాంరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ అరెస్టులను పెన్షనర్ల సంఘం రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండించిందని, సర్వీస్ లో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు సైతం ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారని ఆయన తెలిపారు.

## క్రమశిక్షణతో కూడిన ప్రయాణం సురక్షతం

**- ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు అవగాహన కలిగి ఉండడం వల్ల సురక్షతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పెద్దపెల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సురక్షత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షతంగా చేరుకోవచ్చని అన్నారు.అనంతరం విద్యార్థులందరితో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## శీతాకాలంలో పొగ మంచు వల్ల ప్రమాదాలు

**- ప్రజలకు ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు హెచ్చరిక**

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**

8వ కాలనీ ప్రజలు కు వాహనదారులు శీతాకాలంలో ఏర్పడే పొగ మంచు కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించుకోవాలని గోదావరిఖనిఉ2 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. ప్రసాద్ రావు సూచించారు.శీతాకాలంలో ముఖ్యంగా తెల్లవారుజామున పొగ మంచు అధికంగా ఏర్పడి దృశ్యమానత తగ్గుతుందని, దీంతో ప్రమాదాల ముప్పు పెరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2 వీలర్, ఫోర్ వీలర్, హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా వాహనాల హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు వినియోగించాలని సూచించారు. వాహనాలను నెమ్మదిగా నడపాలని, తక్కువ వేగంతో ప్రయాణించాలన్నారు. పొగ మంచు ఎక్కువగా ఉన్న సమయంలో అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, దట్టమైన పొగ మంచు ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే రోడ్ల పక్కన భారీ వాహనాలను పార్కింగ్ చేయరాదని, ఇది ఇతర వాహనదారులకు ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు.

## రసాయన శాస్త్ర విభాగంలో ప్రసాద్‌కి డాక్టరేట్

**సూర్య, కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగంలో పిన్నోజు ప్రసాద్ చేసిన పరిశోధన సింథసిస్ ఆఫ్ నోవెల్ ట్రియే జోలు హైబ్రిడ్స్ అండ్ థెయర్ యాంటి కాన్సర్ ఆక్టివిటీ స్టడీస్ అనే అంశంపై సహాయ ఆచార్యులు డా. ఎం. సరసిజ, రసాయన శాస్త్ర విభాగ పర్యవేక్షణలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు వివరించారు.పరిశోధన సమయంలో రెండు జాతీయ, మూడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు రెండు పేటెంట్స్ ప్రచురించారు. ఈ పత్రాలు ఆధునిక రసాయన శాస్త్ర రంగంలో ఆయన చేసిన పరిశోధనను తెలియజేస్తున్నాయి.ఈ సందర్భంగా ప్రసాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్‌కి, రిజిస్ట్రార్ ఆచార్య జె. రవి కుమార్‌కి, పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. సురేష్ కుమార్కి, ప్రిన్సిపల్ డా. ఎస్. రమాకాంత్ కి, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. వి. నమ్రత కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రసాద్ ప్రస్తుతం జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మహబూబాబాద్ లో రసాయనశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌పీడీసీఎల్ నుస్తులపూర్ సబ్‌డివిజన్‌లో భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ ఎన్‌పీడీసీఎల్ సబ్‌డివిజన్‌లో సోమవారం భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సబ్‌డివిజన్ అధికారి సాయినేని నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, రైతులకు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. విద్యుత్ పనుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద నివారణ చర్యలపై వివరించారు.ఈ కార్యక్రమంలో నుస్తులపూర్, చిగురుమామిడి, ఇందుర్తి, గన్నేరువరం ఏఈలు, సబ్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలంటే ప్రభుత్వానికి నిర్లక్ష్యమా...?

## - డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకోవడానికి కదలిన అఖిలపక్షం

**సూర్య, హుజురాబాద్**



ప్రజల జీవనానికి, వాతావరణ కాలుష్యానికి, పర్యావరణానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు చూపడం పట్ల తమ ప్రాణాలంటే, ప్రజల ఆరోగ్య రక్షణ పట్ల ప్రభుత్వానికి సంబంధం లేదా..? అవసరం లేదా...? అంటూ... ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా ప్రభుత్వాలు ప్రజలకు ఉద్యోగ అవకాశాలు, ఇతర ప్రయోజనాలు కలిగించడానికి అనేక పరిశ్రమలు స్థాపిస్తారు. కానీ ప్రజా ఆరోగ్యానికి, ప్రజల జీవనానికి, పర్యావరణానికి నష్టం వాటిల్లే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం తగదని ప్రజలు అంటున్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్, సిర్సపల్లిల మధ్య ఉండే గుట్టల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనికిగాను 22 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. డంపింగ్ యార్డ్ లో హుజురాబాద్ జమ్మికుంట, పరకాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలతో పాటు కరీంనగర్, వరంగల్, వర్ధన్నపేట, సిద్దిపేట తదితర ప్రాంతాల నుండి చెత్తను తీసుకొని వచ్చి ఇక్కడ స్టోరేజీ చేసిన అనంతరం రీసైక్లింగ్ చేస్తారు. ఈ సందర్భంలోనే వాటి నుండి కాడ్మియం, క్రోమియం లాంటి రసాయన పదార్థాలు వస్తాయని, వీటివల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రీసైక్లింగ్ వల్ల వచ్చే పొగతో వాతావరణ కాలుష్యం కాకుండా పరిసర ప్రాంతాల్లోని భూగర్భ కలుషితం అవుతాయని అంటున్నారు. ఈ ప్రాంత పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. అనేక నష్టాలు ఉండడంతో హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిర్సపల్లికి చెందిన సామాజికవేత్త, సాఫ్ట్ వేర్ కంపెనీ సిటిఓ సబ్బని వెంకట్ స్పందించి దీనిపై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వివరించారు. దీంతో ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు.

**- ప్రభుత్వం పునరాలోచించాలి...**

**- సామాజికవేత్త సబ్బని వెంకట్**



ప్రభుత్వం గణేష్ నగర్ శివారులో ఏర్పాటు చేతలపెట్టిన డంపింగ్ యార్డ్ వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాలు కాలుష్యం బారిన పడతాయని, ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించ చేయాలని సామాజికవేత్త సబ్బని వెంకట్ అన్నారు.భూగర్భ జలాలు, వాతావరణం పాడవడమే కాకుండా భవిష్యత్ తరాలు అనారోగ్య బారిన పడడం ఆందోళనకరమని, ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తున్నారని, వారందరి కలయికతో డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిలపక్షంగా ముందుకు నడుస్తామని అన్నారు.

## కొత్త పెన్షన్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కొత్త పెన్షన్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాటాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని, వెంటనే మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామన్నారు. మహాలక్ష్మ పథకం కింద మహిళలకు రూ.2500 ఇస్తా అని ఇవ్వకపోవడం బాధాకరమని, అధికారంలోకి రాగానే వృద్ధాప్య పెన్షన్లు రూ.4000, వికలాంగులకు రూ.6000 చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెన్షన్ల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో మహిళలను, వృద్ధులను, వికలాంగులను, ఒంటరి మహిళల తోటి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు కరీంనగర్ పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు మరో గౌరవం దక్కింది. ఇక్కడ సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేష్ ప్రతిష్టాత్మకమైన సీనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు వరంగల్ వేదికగా జరగనున్న ఈ పోటీల్లో ఆయన ఆల్ ఇండియా పోలీస్ టీమ్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి పురుషుల విభాగంలో ఇద్దరు, మహిళల విభాగంలో ఇద్దరు క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికవ్వగా.. పురుషుల విభాగం నుండి ఎంపికైన ఆ ఇద్దరిలో ఒకరిగా వెంకటేష్ నిలవడం విశేషం.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉంటూనే క్రీడల పట్ల మక్కువ చూపి, జాతీయ స్థాయికి ఎంపికైన వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించి కమిషనరేట్‌కు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. ఈ ఎంపిక పట్ల తోటి పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

## చెస్‌లో ముత్తారం విద్యార్థి ఘన విజయం

**సూర్య ముత్తారం**



చెస్‌లో ముత్తారం విద్యార్థి ఘన విజయం. చెస్ క్రీడలో ముత్తారం విద్యార్థి ఆనుము నవనీత్ ఎం జె పి రామగుండం కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. విశేష ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకును సాధించాడు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో అనేక మంది పోటీదారులను వెనక్కునెట్టి ఈ ఘనత సాధించడం విశేషం. చిన్న వయసులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకున్న విద్యార్థి క్రమశిక్షణతో కూడిన సాధన, కోచ్‌ల మార్గనిర్దేశం ఫలితంగా ఈ విజయాలు అందుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విజయంతో ముత్తారం గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారుడికి, ఎం జె పి రామగుండం ప్రిన్సిపాల్ శిరీష, కోచ్ రాంప్రసాద్, గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణ రెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్,ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, సంతోష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సిద్దిపల్లెలో విద్యుత్ ప్రజాబాట

**- ఎఈ అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కొరకు మంగళవారం విద్యుత్ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏఈ ఎన్.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని తెలిపారు.

## నగునూరు శివారులో ప్రభుత్వ భూమి కబ్జా ఆరోపణలు

**- మాజీ బీజేపీ కార్పొరేటర్ కుటుంబంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వినతి**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామ శివారులో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపిస్తూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తల్లి కొలగాని గంగమ్మ, భర్త రాజయ్య రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి ఫామ్ హౌస్ నిర్మించారని వారు ఆరోపించారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, గంగమ్మకు చెందిన పట్టా భూమిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి (ఒర్రె)లో మట్టిని నింపి, ప్రహారి నిర్మించి, ఇంటి నిర్మాణం చేసి ఆమె పేరున 11-99/18/1 నంబర్‌తో ఇంటి నంబర్ తీసుకున్నట్లు తెలిపారు. ఇది పూర్తిగా అక్రమమని, ప్రభుత్వ భూమి స్వాధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు కేటాయించాలని నగునూరు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కి ఘనంగా సన్మానం

**- శ్రీ వీరాంజనేయ రెడ్డి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులకు సన్మానం**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట శ్రీ వీరాంజనేయ రెడ్డి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డి దంపతులనుశ్రీవీరాంజనేయరెడ్డి సంక్షమ సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పిఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ రెడ్డి సంక్షమ సంఘం అధ్యక్షులు పీచు రామకృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి కర్ర విద్యాసాగర్ రెడ్డి ఉపాధ్యక్షులు ముదిగంటి రాజి రెడ్డి రెడ్డి సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు కొంతం చందు కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు.రూ.5 వేలు ఆర్థిక సహాయం చందు తల్లికి అందజేశారు.సహాయంగా స్పందించిన వెంకటస్వామి గొప్ప మనస్సుకు బాపూజీ నగర్ యువసేన తరపున ధన్యవాదములు తెలియజేసారు.

## అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించండి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని**



ముసాయిదా ఓటరు జాబితా కు సంబందించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదీ 2025 సంవత్సరం నాటికి ఓటరుగా నమోదు అయిన వారిని ఎపిక్ ఐడి లో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్ ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ https://tsec.gov.in/voterportal.do లో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబందించి ఈ నెల 9 వరకు స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించి 10 వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్ కు 800 ఓట్లు ప్రాతిపదికగా ఇంటి నుండి 2 కిలో మీటర్ల దూరం లోపు ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని, మరణించిన ఓటర్లు , రెండు చోట్ల నమోదు కాబడిన ఓటర్లు, శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల వివరాలు లిఖిత పూర్వకంగా అందజేస్తే సవరణ నిమిత్తం తహసిల్దార్ కార్యాలయం దృష్టికి తీస్తుళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎసిపి శ్రీహరి, టిపిఎస్ నవీన్, ఆర్ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యాసంగి పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 8 వరకు 7 తడులలో యాసంగి పంటకు ఎస్ఆర్ఎస్పీ నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్లు, 8 రోజులపాటు పెద్దపెల్లి జిల్లాకు సాగునీరు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నీరు అందుబాటులో ఉందని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ఇతర జిల్లా అధికారులతో



సమన్వయం చేసుకుంటూ ఎక్కడ నీటి వృధా ఉండదానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. డీ-83, డీ-86 కాలువలలో ఎక్కడైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రతి వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, యూరియా స్టాక్ ఎక్కడ అందుబాటులో ఉంది అనే అంశం రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కే. శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి ఎంఈఓ వివరణ

**సూర్య, ముస్తాబాద్**

సూర్య నేటి దిన పత్రికలోపాఠశాలలోని భారీ చెట్లు నరికివేత అనే శీర్షికతో ప్రచురితమైన వార్త వివరణను ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డిని కోరగా యు పి ఎస్ తెర్లుమద్ది పాఠశాల ఆవరణలో విపరీతంగా విస్తరించి ఉన్న చెట్ల కారణంగా కోతులు బెడద,అవి విద్యార్థులపై దాడి చేయడం,వాటి మలవిసర్జతో దుర్గంధ వాసన,పాఠశాల ఆవరణం అపరిశుభ్రంగా మారిందని అన్నారు.ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రటరీ అడగగా చెట్ల కొమ్ములు( విలువ లేని,పనికిరాని)తీసివేయాలని, దీనికిగాను ఖర్చు 5000 వ్యయం అవుతుందన్నారు. పాఠశాలలో నిధులు లేని కారణంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి,ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులతో గ్రామపంచా


సూర్య
పాఠశాలలోని భారీ చెట్లు నరికివేత

యతీ నూతన పాలవర్గం ఏర్పడిన తర్వాత వారి సహాయంతో సమస్య పరిష్కరించుకోవచ్చని చేసిన తీర్మానంతో చెట్ల నరకడం జరిగిందని తెలిపారు. కానీ పాఠశాలకు సెలవుల కావడంతో ఉపాధ్యాయులు లేకపోవడం అదునుగ చూసుకొని గ్రామపంచాయతీ తీర్మానాలకు విరుద్ధంగా స్థానికంగా కొంతమంది నాయకులు గ్రామపంచాయతీ సిబ్బందితో వేర్లతో సహా భారీ వృక్షలను,వేప కలపను నరికి, కలపను అమ్ముకొని,పనికిరాని కొమ్మలను పాఠశాల ఆవరణంలో ఉంచారని స్థానికులు చర్చించు కుంటున్నారు.ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి పాఠశాలలను సందర్శించి సమగ్ర వివరాలు సేకరించి, పాఠశాల ఆవరణలో మొత్తం చెట్లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని నరికారు? వేర్లను నరికారా? కొమ్మలను నరికారా?అనుమతి తీసుకున్న చెట్లే నరికారా? ఇతర చెట్లు ఏమైనా నరికారా? అనే సమగ్ర వివరాలను ప్రధానోపాధ్యాయుల ద్వారా సేకరించిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ద్వారా తీసుకున్న వివరాలను స్థానిక ఎంఈఓ పై అధికారి అయిన డీఈవో కి పంపించారని వారు విచారించిన తరువాత తీసుకునే నిర్ణయాలను ఆదేశాలను మేము అమలు చేస్తామని అన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హామీ ఇచ్చారు. సెంటనరీ కాలనీ కి వచ్చిన ఆయనకు సోమవారం రిటైర్డ్ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పెన్షన్ కనీసం రూ.10వేలు ఉండాలని, ప్రతి సంవత్సరం పెన్షన్ పెంచేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. అలాగే హెల్త్ మెడికల్ కార్డు పై రూ.8 లక్షలు భార్య, భర్తలు ఇద్దరికీ సరిపోవని కనీసం రూ.50 లక్షలకు పెంచాలని కోరారు. ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గతంలో పార్లమెంట్ లో సింగరేణి పెన్షన్,ఇతర సమస్యల మీద మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాజేశం, చెల్లల జవహర్ యాదవ్, పట్నం సత్యనారాయణ కొండ సమ్మయ్య, తోట మొండయ్య, కట్కూరి శంకరయ్య, నూనె ఓదెలు, వేగోళపు మల్లయ్య, పోరెడ్డి వెంకటరెడ్డి, నక్క శంకర్, బోనాల మల్లయ్య, తోట శంకరయ్య, సుంక రాజయ్య, బుధరపు. మల్లయ్య, కుడిది బక్కయ్య, రేండ్ల బాలరాజు, నస్పూరి రాయమల్లు, పులి రాజేశం తదితర రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలి గ్రామపంచాయతీ తీర్మానం

**- వ్యతిరేకించిన కిరాణం,మద్యం,దుకాణాల యజమానులు**

**సూర్య, ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని అంబర్పేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దర్శనాల నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిలిపివేయాలని జనవరి ఒకటి నుండి అమలు చేయాలని తీర్మానించింది. అయితే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం కిరాణా షాపుల నిర్వాహకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించగా, నిబంధనలపై పాలకవర్గం, షాపుల యజమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

## నూతన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డిని సన్మానించిన కొత్తూరి స్వామి

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డిని, పాలకవర్గ వార్డు సభ్యులను అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కొత్తూరి స్వామి మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డికి వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొడిమ్యాల గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీలు వీధి బల్బులు, చెత్త, ఎలాంటి సమస్యలు లేకుండా ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ బీఏస్పీ నాయకులు పెంట మల్లేశం పెంట రామయ్య కొత్తూరి సతీష్ సాయి నగేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రీజియన్ స్థాయి క్రిట్ పోటీల్లో గెలిచి కళాశాల పేరు నిలబెట్టాలి

**- ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రీజియన్ స్థాయి క్రికెట్ పోటీల్లోను గెలిచి కళాశాల పేరును ఇనుమడింప చేయాలని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల క్రికెట్ క్రీడాకారులను ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ కోరారు. ఒక ప్రముఖ దినపత్రిక నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వరుసగా రెండోసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రికెట్ క్రీడాకారులను సోమవారం పేరుపేరునా అభినందించారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ మాట్లాడుతూ టోర్నమెంట్లో ప్రతి మ్యాచ్ లోను సునాయసంగా గెలిచారంటూ కొనియాడారు. ఇదే ఊపును భవిష్యత్తులో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లోను కనబర్చాలన్నారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ను సత్కరించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ లో పనిచేసే ఆర్.బి.ఎస్. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఃగర్రెపెల్లి సతీష్ః ను ఆదివారం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ శాలువా తో సత్కరించి, ప్రోత్సాహంగా రూ.500/- నగదు అందజేసి, వింటర్ కోట్ బహుమతిగా ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా లోని ఓసీపీ -3 క్వారీలోకి గురువారం రాత్రి ఆరుగురు కేబుల్ దొంగలు రాగ ధైర్యంగా ఎదుర్కొని కేబుల్ ఎత్తుకెళ్ళకుండా చూసి సంస్థకు నష్టం వాటిల్లకుండా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గర్రెపెల్లి సతీష్ చేసాడని అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది సంస్థ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలన్నారు. కేబుల్ ఎత్తుకెళ్ళకుండా కాపాడిన సతీష్ మిగతా సిబ్బందికి ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్ స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ తక్కళ్ళ రాములు, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ మహమూద్, ఇంటెలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలి, శ్రీనివాస్ రావు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్ పున్నం సాయితేజ, పాల్గొన్నారు.

## కొలనూర్ ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూర్ ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల దేవయ్య, యాట ముత్తయ్య, కోశాధికారిగా (క్యాషియర్) మంత్రి మహేష్, ఉపాధ్యక్షుడిగా దుద్దేటి రాములు, సెక్రటరీగా మామిండ్ల రాజు ఎన్నికయ్యారు,అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. కొత్త పాలకవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## శాతవాహన నూతన రిజిస్ట్రార్ ను సత్కరించిన అధ్యాపకులు

**సూర్య, కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతనంగా రిజిస్ట్రార్ గా పదవి బాధ్య తలు చేపట్టిన ఆచార్య పి సతీష్ కుమార్ ను ఈరోజు కాంట్రాక్ట్ సహాయ ఆచార్యుల సంఘం కలిసి అభివృద్ధి చెందడం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయకర్త డాక్టర్ జోసఫ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాము ఎల్లవేళలా పాటుపడతామని నూతనంగా విచ్చేసిన రిజిస్ట్రార్ అభివృద్ధి పనులతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. కే రాజు, డా. కే తిరుపతి, డా.కృష్ణకుమార్,డా. కిరణ్, డా. అజయ్, డా. రవి కుమార్, డా.విజయకుమార్, డా.రమేష్ రెడ్డి, డా.ప్రసాద్, డా. మనోజ్ కుమార్, డా. మధు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ కు విద్యుత్ లేదు...జనరేటర్ మొరాయింపు

**- ఇబ్బందుల్లో వినియోగదారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ పోస్టాఫీస్ కు విద్యుత్ నిలిపివేశారు. జనరేటర్ కూడా సోమవారం మొరాయించింది. కాలనీ లోని సింగరేణి సంస్థకు చెందిన సిటూ-53 క్వార్టర్ ను పోస్ట్ ఆఫీస్ కు, సిటూ-54 క్వార్టర్ ను పోస్ట్ మాస్టర్ కు ఇంటి కొరకు కేటాయించారు. ప్రతి నెల చెల్లించవలసిన ఇంటి అద్దె చెల్లించడం లేదు. పోస్ట్ ఆఫీస్ సిటూ-53 క్వార్టర్ పై రూ.2.65 లక్షలు, సిటూ-54 క్వార్టర్ పై రూ.3.68 లక్షల అద్దె కలుపుకుని సుమారు మొత్తం రూ.6.50 లక్షల బకాయి ఉన్నట్లు తెలిసింది. దీంతో విద్యుత్ తొలగించారు. విద్యుత్ లేకపోవడంతో పోస్ట్ ఆఫీస్ సేవలు నిలిచిపోయాయి. దీనికి తోడు జనరేటర్ ఏర్పాటు చేయగా అది కూడా మొరాయించగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



